ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Reg. H. 309.
Phone: Editorial—72127.
Office—Three Lines—72126.

ఉదయం * *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1967 ఏప్రిల్ 1 నుంచి

క్యాలమల్	249 సెం.మీ. వరకు సెం.మీ.	రు 3-00
కాంట్రాక్టు	250 సెం.మీ. 12 నెలలకు	„ 2-00
కంపెనీ టెండర్లు, కోర్టువోటీసులు,		„ 4-00

కంపనీ అర్థవార్షికోపన్యాసాలు (సర్ చార్జీ అదనం)

వివరాలకు : అడ్వర్ టైజ్ మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక సంస్థల ద్వారా	పోస్టు ద్వారా	విదేశాలు ద్వారా
ఒక నెలకు	3-75	4-35	4-90
మూడు నెలలకు	11-00	13-00	14-50
అర్ధ సంవత్సరానికి	21-50	25-50	28-50
సంవత్సరానికి	42-00	50-00	56-00

వివరాలకు : సర్క్యులేషన్ మేనేజర్,
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్, (ఆం.ప్ర.)

సంపుటి : 9 సంచిక 13 * సికింద్రాబాద్ 14—10—1968 సోమవారం * 6 పేజీలు : 12 పైసలు

విదేశీ సహాయం కోతవల్ల అభివృద్ధికి అంతరాయం కలగదు

విల్సన్, స్మిత్ చర్చలు విఫలమైన సూచన

లండన్, అక్టోబర్ 18 (రాయిటర్)

రొడీషియా స్వాతంత్ర్యం సమస్యపై బ్రిటిష్ ప్రభుత్వంతో చోటు పరిష్కారం కుదరకుండానే తాను తిరిగి స్వదేశానికి వెడుతున్నట్టు "ప్రధాని" ఇయాన్ స్మిత్ నేడు సాల్స్‌బరీలో ప్రకటించారు.

పతంగుల సంఘంలో తీవ్రమైన విభేదాలు

ఎన్నికలు బహిష్కరిస్తూ 150 మంది డెలిగేట్ల వాకౌట్

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 18

తెలంగాణ పతంగుల సంఘం ఎన్నికలను 150 మంది ప్రతినిధులు బహిష్కరించారు.

ఈ ప్రతినిధులు వేరొక పోటీ సమావేశమై ఒక అడ్‌హాక్ కమిటీని ఎన్నుకున్నారు.

ఎన్నికల సందర్భంలో ఓటర్ల జాబితా లోపాలమయమైనదనీ, ఎన్నికల కార్యక్రమాన్ని ముందు ప్రకటించకుండా హఠాత్తుగా ప్రకటించారనీ, ఈ అడ్‌హాక్ కమిటీ కార్యదర్శిగా ఎన్నికైన శ్రీ కె నరసింగరావు జారీచేసిన పత్రికా ప్రకటనలో తెలియజేశారు. అడ్‌హాక్ కమిటీ సభ్యులుగా దిగువ పేర్కొన్నవారు ఎన్నికైనారు.

రామచంద్రరావు దేశపాండే అధ్యక్షుడు, శ్రీయుతులు బి యస్. రావు, యస్. శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు, శ్రీ భీమశంకరరావు సంయుక్త కార్యదర్శి. నేడు ఎన్నికలకు బహిష్కరించిన ప్రతినిధులలో హైదరాబాద్, మహబూబ్ నగర్, మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, నిజామాబాదు నుంచి వచ్చిన ప్రతినిధులు కలరు.

ఉపప్రధాని మొరార్జీ స్పష్టీకరణ

ప్రణాళిక సమస్యను ప్లానింగ్ కమిషన్ పరిశీలిస్తున్నదని ప్రకటన

అహ్మదాబాద్, అక్టోబర్ 18 [పి టి ఐ]

విదేశీ సహాయం ఎంత లభించినా, ఎంత లభించకపోయినా అభివృద్ధి కృషికి అంతరాయం కలగనివ్వబోమని ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ నేడు ఇక్కడ స్పష్టం చేశారు

నేడు రోజుల పర్యటన కార్యక్రమంపై శ్రీ మొరార్జీ దేశాయ్ ఇక్కడికి వచ్చారు.

పత్రికల ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ పై విధంగా అన్నారు.

విదేశ సహాయం తగ్గినంత మాత్రాన ఆందోళన చెందనవసరం లేదని శ్రీ మొరార్జీ అన్నారు. స్వయంకృషి పరిధిని పెంచడమే ఉత్తమమార్గం అగలదని ఆయన అన్నారు.

ఒకానొక సమయంలో విదేశీ సహాయమే అవసరం లేదనికూడా వాదించారని, ఇప్పుడు విదేశీసహాయమే తగ్గితే ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు.

తూర్పుదేశాలనుండి ఆదనపు సహాయాన్ని ప్రయత్నిస్తామని ఒక విలేకరి ప్రశ్నించినమీదట, శ్రీ మొరార్జీ సమాధానమిస్తూ తూర్పు దేశాల సహాయంతో తృప్తిపడడం కష్టమైన విషయమన్నారు.

నాలుగవ ప్రణాళిక

ప్రణాళికకు సంబంధించి పత్రికా మార్పులు ఆలోచిస్తున్నారా?

శ్రీ మొరార్జీ ఇ తమట్టుకు ఎట్టి విన్నయాన్ని గైకొనలేదు. ఇప్పుడే నిర్ణయించడం కష్టం. ప్లానింగ్ కమిషన్ ఈ వ్యవహారాన్ని పరిశీలిస్తున్నది.

దేశ లో కొన్ని ప్రాంతాలు వరదల బాధితప్రాంతాలు, మరికొన్ని ప్రాంతాలలో అనావృష్టి వల్ల దేశ ఆర్థికస్థితి బాగా దెబ్బతింటున్నదని కాని భావించడం లేదని ఆయన అన్నారు. అతి వృష్టి, అనావృష్టి మన దేశంలో తరచు వచ్చే ఈ బాధల శ్రీ దేశాయ్ అన్నారు.

దేశ మొత్తం మీద పంటల పరిస్థితి నిరాశాజనకంగా లేదని ఆయన అన్నారు

కక్షసాధిస్తున్న ప్రభుత్వ వైఖరిపట్ల నిరసనగా 16 న నిరాహార దీక్ష

దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ నిర్ణయం

సికింద్రాబాద్ అక్టోబర్ 18

గత నెల 19వ తేదిన పమ్మె సందర్భంలో యూనియన్ నిర్వహణలోని ఉల్లంఘించి అక్రమంగా ప్రవర్తించినందుకు దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ విభాగం కార్యదర్శి శ్రీ వి. వెంకటేశ్వరరావును అరెస్టు చేసి తొలగించి శ్రీ బి. డి. ఫెర్నాండీస్‌ను ఆయన స్థానంలో నియమించినట్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. వి. కె. చైతన్య జారీ చేసిన పత్రికా ప్రకటనలో తెలియజేశారు

ఈ నెల 10, 11 తేదీలు రెండు రోజులు శ్రీ యస్. వి. గిరి అధ్యక్షతన విజయవాడలో జరిగిన కార్యవర్గ సమావేశంలో పై విధంగా నిర్ణయించారు.

సమ్మెలో పాల్గొన్న సిబ్బంది పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రతికార విధానం పట్ల నిరసనగా ఉద్యమం సాగించాలనీ, 16వ తేదీన నిరసన దినం జరపాలనీ, 18వ తేదీన పాక్షిక నిరాహార దీక్షలు జరపాలని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ కార్యవర్గం నిర్ణయించింది.

సమ్మె సందర్భంలో జరిగిన పోలీసు కాల్పులపై న్యాయవిచారణ జరిపించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

నగరంలో పర్యటిస్తున్న జి. ఎమ్. ఇ. ప్రదర్శనాన్ని రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖందూభాయ్ దేశాయ్ ప్రారంభోత్సవం జరిపినప్పటి దృశ్యం

ట్రినిడాడ్ టోబాగో అభివృద్ధి పథకాలకు ఇండియా సహాయం

పోర్ట్ ఆఫ్ స్పెయిన్, అక్టోబర్ 18 (పి.టి.ఐ)

ట్రినిడాడ్, టోబాగో అభివృద్ధికి తోడ్పడే పథకాలకూ, కార్యక్రమాలకూ పాక్షికంగా సహాయం అందించేందుకు భారత ప్రభుత్వం అంగీకరించినది.

ట్రినిడాడ్ టోబాగోలో ప్రధాని ఇందిర పర్యటన ముగిసిన సందర్భంలో వెలువడిన సంయుక్త ప్రకటనలో ఈ విషయం తెలిపారు

ఇరు దేశాలమధ్య సన్నిహిత సహకారానికి కూడా అవకాశాలు పెరుగుతాయని శ్రీమతి ఇందిరాగాంధీ, జాన్ రాయ్ ఎరిక్ విలియమ్స్ అంగీకరించారు. ఇరు దేశాలమధ్య వాణిజ్య సంబంధాలను పెంపొందించడానికి వారు అంగీకరించారు. పరస్పర సహకారంతో చేస్తున్న తరహా మధ్యతరహా పరిశ్రమలనేకాకుండా పరిశ్రమలను ప్రారంభించడానికి వారు పూనుకున్నారు.

కుటుంబనియంత్రణ, సమాజాభివృద్ధి పథకాలలో భారత ప్రభుత్వ సహాయాన్ని విలియమ్స్ అర్థించినట్టు తెలుస్తున్నది. ఈ విషయం సంయుక్త ప్రకటనలో మాత్రం పేర్కొనలేదు.

పత్రికాగోష్ఠి

పాకిస్తాన్ పరిణామాన్ని ఖరీదర్శించిన నక్సలైట్ ఎరేళ్ లో మామూలు సంఘటనలు పర్యాటకులే యత్నిస్తుంటాయని ఎద్దేవా జయుడు కేరేముందు పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ శ్రీమతి ఇందిరాగాంధీ చెప్పారు.

భారత, పాకిస్తాన్ మధ్య ప్రస్తుతం యుద్ధం లేదని, ఇకముందుకూడా ఉండదనే ఆశిస్తున్నానని ఆమె చెప్పారు.

ఇతర దేశాలవారు పరస్పరావలంబనపై ఆధారపడి ఉన్నారని అనుకుంటే పర్యవసానాలు ఇలాగే ఉంటాయని ఆమె చెప్పారు.

"ఇక కామన్ వెల్త్‌లో ఉండడం ఎందుకు చేళావం" భారతపార్లమెంటులో ప్రశ్నించినదని ఆయన చెప్పారు.

కామన్ వెల్త్ భవిష్యత్తు బ్రిటిష్ ప్రభుత్వ చర్యలపై ఆధారపడి ఉన్నదని అనుకు సభ్యదేశాలకు కామన్ వెల్త్ సహాయకారిగా ఉన్నదా అనేదిప్రశ్న వస్తుందని ఆమె అన్నారు. ఇప్పటికీ మాత్రం కామన్ వెల్త్ కోల్పోవడం లేదు. కాగా పోతే సభ్యదేశాలన్నీ కలవడానికి దానివల్ల అవకాశం లభిస్తున్నదని ఆయన చెప్పారు.

ఈ రూపాలలో ప్రపంచంలో వాణిజ్య సంబంధాలను అభివృద్ధి పరచుకోవడానికి తాలిమిట్టుగా దక్షిణ అమెరికా రాజ్యాల పర్యటన కొనసాగించినదని ఆయన అభిప్రాయం ప్రకటించారు.

ఉద్యోగుల సమస్య పరిష్కారానికై తక్షణం జోక్యం చేసుకోవాలి

ప్రధాని ఇందిరకు అరుణా అసఫ్ అలీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబర్ 18 (యు.ఎన్.ఐ)

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమస్యకు పరిష్కారం చేయవలసినదిగా కోరుతూ శ్రీమతి అరుణా అసఫ్ అలీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి నేడు టెలిగ్రామ్ పంపారు.

ప్రధాని తన మంత్రివర్గ సహచరులతో కలిసి భోజనంలో మాట్లాడి, ప్రభుత్వోద్యోగుల విషయాన్ని పరిష్కరించాలని శ్రీమతి అసఫ్ అలీ విజ్ఞప్తి చేశారు.

నిరాహారదీక్ష కొనసాగింపు

కేంద్ర ప్రభుత్వోద్యోగులవాయకులు నలుగురు ఇక్కడ ఆరు పుట్టుకున్న నిరవధిక నిరాహార దీక్ష నేడు మూడవరోజులో ప్రవేశించింది.

పెన్షన్లలో పాల్గొన్న ఉద్యోగులపై ప్రభుత్వం గైకొన్న కఠినచర్యలు వర్తనలను ఉపసంహరించాలని కోరుతూ, కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి నిర్మాణాలు నలుగురు నిరాహారదీక్ష జరుపుతున్నారు.

పెన్షన్లలో పాల్గొన్నారనే కారణంగా ఉద్యోగులపై మోపిన అభియోగాలను, కేసులను ఉపసంహరించుకోవాలన్న తమ కోర్కెపై ఒత్తిడి తేవడానికి నిమిత్తం, భోపాల్‌లో జరిగిన — తపాలా శాఖ ఉద్యోగులు 25మంది నేటి ఉదయం 24 గంటల నిరాహార దీక్ష ప్రారంభించారు

ఉద్యోగులు నేటి నుండి అత్యవసరాలు మాత్రం నిరాహారం విరమించడమనే ఉద్యమాన్ని కూడా ప్రారంభించారు.

నగరంలో నేటి నుండి ఉద్యోగుల నిరాహార దీక్ష

హైదరాబాద్:— గత నెల 19వ తేదిన పమ్మె పరిణామంగా ఉన్నమైన వారికు కోర్కెలపై ఒకేడి కొనిరాకపోవడం, ఇక్కడ అకౌంటెంట్ జనరల్ ఆఫీసు ఉద్యోగులు ఇద్దరు రెండుమంది వారు గురులు నిరాహారదీక్ష జరుపుతున్నారు. ఆ ప్రకారము ప్రతినిధి తెలుపుతున్నారు.

మూడవ తరగతి ఉద్యోగుల సంఘాధ్యక్షుడు శ్రీ సి. నీలాకామయ్య, వారికుగల తరగతి సిబ్బంది సంఘ కార్యదర్శి శ్రీ కె. వాసుదేవ రావు ఉదయం 11 గంటలకు నిరాహార దీక్ష ప్రారంభించారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి నిర్మాణాలు పాల్గొని నిరాహార దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు

ఉద్యోగుల కోర్కెలు (1) ఉద్యోగం నుండి తొలగించుకోబడుతలను, సస్పెన్షన్ ఉపసంహరించడం, 2 ఉద్యోగులను తొలగించిన వారిని తిరిగి నియమించడం, ఉద్యోగులపై కఠిన చర్యలకు పాల్పడినవారిపై చర్యలు తీసుకోవడం, (4 ఉద్యోగులపై కోర్టులలో దాఖలు చేసిన కేసులను ఉపసంహరించడం.

ఆంధ్రా, తెలంగాణా విభేదాలు తగదని మంత్రి సిద్దారెడ్డి హితవు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబర్ 18

ఆంధ్రతెలంగాణ వారి మధ్య విభేదాలను గురించి అతిశయోక్తులు కూడదని, ఈ విభేదాలను "ఎంత త్వరగా విస్మరిస్తే అంతమేలు" అని జరిగేదేవ మంత్రి శ్రీ శీలంసిద్దారెడ్డి నేడు అన్నారు.

హైదరాబాద్ ఇంజనీర్ల సంఘం వార్షికోత్సవాలలో ప్రసంగిస్తూ శ్రీ సిద్దారెడ్డి పై విధంగా అన్నారు.

ప్రాంతీయ సమస్యలు అధ్యయనం శ్రీ కొత్తా రావుగారు ఈ సభలో ప్రసంగిస్తూ ఇదేదో మహా హితవు చెప్పారు. పెల్వాటు ధోరణులను ఆయన ఖండించారు.

తెలంగాణ అభివృద్ధి ఇక్కడ గురించి ఇంజనీర్ సంఘ కార్యదర్శి శ్రీ అనంతరెడ్డి సమస్యలకు పరిష్కారానికి సూచనలు చేస్తూ తెలంగాణ ప్రత్యేక సమస్యలని మరలా పరిష్కరించకోవచ్చునని ఈ సమస్యలను పరిష్కరించడానికి నిజాయితీ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టవలసిన అవసరం ఉందని ఇరిగేషన్ మంత్రి శ్రీ సిద్దారెడ్డి అన్నారు

ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ కొత్తా రావు ఈనెల 6వ తేదీన జరిగిన సభకు అధ్యక్షత వహిస్తూ, ఆంధ్ర తెలంగాణ ఉద్యోగులు పరస్పరం నిజాయితీగా సమీక్షించుకోవలసిన అవసరం ఉన్నదని అభిప్రాయపడ్డారు.

ఉత్పన్నమైన ఈ పెల్వాటు ధోరణి కాకతీయ మోదలైనవి సందర్భంలోనే ఉద్యోగులు అనేకులు ఉండడంవలనే అయితే గొడవలను కొండ తవేసి ప్రచారం చేయడం వల్ల హానికలుగుతుందని శ్రీ సిద్దారెడ్డి అన్నారు.

"రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణవల్ల కొన్ని చిక్కులు ఏర్పడినవి. అంతమాత్రాన ప్రత్యేక తెలంగాణా కోరుకోవడం భావ్యం కాదు. తెలంగాణను వెనుకబడిన ప్రాంతం అనడం ఇప్పుడు అసాధ్యమైన విషయం" అని మంత్రి అన్నారు.

తెలంగాణ ఇంజనీర్ల ఇబ్బందులేమిటో దయ్యాలు లేని వివరంగా నివేదించడానికి ఒక కమిటీని నియమించాలని ఇంజనీర్ల సంఘానికి మంత్రి సూచించారు. తెలంగాణ అభివృద్ధి ప్రాంతాలకు వెళ్లేదు ఎంపికలకు బదులు రాష్ట్రం మొత్తానికి ఒకే జనరల్ ప్రమోషన్ విధానాన్ని నిలుపుకోవాలని మంత్రి సూచించారు.

ఈసభతో ప్రసంగించిన ఇంజనీర్ పాల్గొనేటట్టు సభ్యులు శ్రీ అయ్యర్ అలీ ఖాన్, డాక్టర్ ఆయన్, మేల్కోటే కూడా తెలంగాణా సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరం పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అంటరానితనం నిర్మూలనకు ఉద్యమం

జగిత్యాల, అక్టోబర్ 18 (పిటిఐ)

తూర్పు గోదావరి జిల్లా హరిజన సేవక సంఘం అంటరానితనం నిర్మూలనకు హరిజనుల సమాజంలోనికి కార్యక్రమం చేపట్టనుంది.

అమెరికన్ నీగ్రో బార్బీ గ్రీన్ తొలివిజయం

మెక్సికోసిటీ, అక్టోబర్ 18 (రాయిటర్)

19వ క్రీడోత్సవాలపోటీలు నేడిక్కడ ప్రారంభం కావడంతోనే 100 మీటర్ల పరుగు పందెంలో అమెరికన్ నీగ్రో బార్బీ గ్రీన్ విజయాన్ని గెలుచుకొన్నాడు. గమ్యాన్ని చేరుకొన్న గ్రీన్ పెమ్మకలడిన తన ప్రత్యర్థులకన్నా ఉన్నారా అని దృష్టి పారించవలసి వచ్చింది.

హాకీలో మనజట్టుకు చుక్కెదురు

ఒలింపిక్ హాకీటోర్నమెంటులో మ్యాక్సికో జట్టు 2గోల్స్ సాధించి భారత జట్టుపై (ఒకేగోల్) విజయించినది. అట పగలూ రెండవరకు మ్యాక్సికో 2 గోల్ తో అగ్రగామిగా మనజట్టు వెనుకపడినది.

పాట్ పుట్ లో ప్రపంచ ఛాంపియన్ అయిన అమెరికన్ రాడ్‌మాన్ ఒలింపిక్ పోటీలలో ఇదివరకెన్నడూ ఎరుగని రికార్డు నేడు నెలకొల్పారు.

రాజకీయాల నుండి వైదొలగలేదని జయప్రకాశ్ వెల్లడి

శ్రీనగర్ అక్టోబర్ 18 (పి.టి.ఐ)

తాను రాజకీయాల నుండి వైదొలగలేదనీ, పార్టీ, పదవుల రాజకీయాల నుండి మాత్రమే తప్పుకొన్నానని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నిన్న ఇక్కడ అన్నారు

"సర్వోదయం మొదలైనదంతా రాజకీయాలే. నేను పోటీలిస్టు పార్టీలో ఉన్నప్పుడు సైతం నేనే పార్టీ టిక్కెట్లు పంచాను. ఎన్నికలలో స్వయంగా పోటీ చేయరాదని నేను నిర్ణయించుకొన్నాను" అని ఆయన అన్నారు.

అనాడు ఉద్యోగమే దొరికి ఉంటే....

హైదరాబాద్ 12 (ఎ. ఎస్. ఎస్.)

1984 సంవత్సరంలో మద్రాసు గిండి కాలేజీ పదవి పెట్టిన తరువాత తనకుఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్మాణ కార్యక్రమంలో ఓవర్ సీర్ ఉద్యోగం ఇవ్వజూపినట్లు నిరాకరించారని శ్రీ వి. రాజు అన్నారు.

తాను ముల్కీకాకపోవడమే అందుకు కారణమనిఆయన చెప్పారు.

ఆనాడు తనకు ఆఉద్యోగం దక్కి ఉంటే ఈ నాడు మంత్రి కాగలిగే వాడిని కాదని ఆయన అన్నారు.

శ్రీ రాజు నేటి ఉదయం ఉస్మానియా విశ్వవిద్యాలయ వజ్రోత్సవం ప్రదర్శనం చూశారు.

ఆయనకు వైస్ చాన్సెలర్ డాక్టర్ డి. ఎస్. రెడ్డి, రిజిస్ట్రార్ శ్రీ ఎల్. బి. కేశపాండే, ప్రొఫెసర్ పర్వేజా పుష్పగుచ్ఛం మిచ్చి, ప్రదర్శనంలోని వివిధ విభాగాలు చూపించారు.

క్రాశీం సమస్యకు ప్లెబిసైట్ ఏకైక మార్గమని మౌల్వీ ఫరూక్ వాదన

శ్రీనగర్, అక్టోబర్ 18 (యు ఎన్ ఐ)

కాశ్మీర్ సమస్యకు ప్లెబిసైట్ ఏకైక పరిష్కార మార్గమని మౌల్వీ మహమ్మద్ ఫరూక్ పేర్కొన్నట్టు ప్రకటించారు.

కాశ్మీర్ ప్రజాభిప్రాయంలో ప్రవర్తిస్తూ బహుజన్యమితి అధ్యక్షుడైన ప్లెబిసైట్‌కు భారత, పాకిస్తాన్, కాశ్మీర్ అనే మూడు అంగీకరించగా, అంతర్జాతీయ సంస్థ ఆమోదముద్ర వేయగా మార్గాంతరం గురించి రాష్ట్రప్రజలు యోచించే పనక్తి లేదని ఆయన అన్నారు.

ఇండియన్ యూనియన్‌లో కాశ్మీరుకు ఆతోడిగా మైన స్వతంత్ర ప్రతిపత్తి కావాలనే నిరాకరిస్తూ, "లోగడ ఇచ్చిన హామీలనే ఉల్లంఘించినప్పుడు భవిష్యత్తులో కొన్ని హామీలను పాటిస్తారని నమ్మకమేమిటని ఆయన ప్రశ్నించారు

ప్లెబిసైట్‌కు ప్రత్యామ్నాయంగా ఎన్నికల ప్రతిపాదనను కూడా ఆయన నిరాకరించారు.

భారత పాక్ సామరస్యం కాశ్మీర్ సమస్య పరిష్కారంపై ఆధారపడి ఉన్నదని ఆయన అన్నారు.

అస్సామ్ వరద బాధితులకు సహాయం

పాక్ పార్లమెంటు, అక్టోబర్ 18 (పిటిఐ)

గోల్పారాలో పశ్చిమ ప్రాంతంలో వరదలకు గురియైన ప్రాంతాల ప్రజల సహాయార్థం రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు మంజూరు చేసినది. మరి 50 వేల రూపాయలు ఇవ్వాలని కోరుతూ మంజూరు చేశారు.

ప్రెసిడెంట్ అరియాస్ పదవీచ్యుతి పట్ల డెమొక్రసీ ఆందోళన

పనామాలో తిరుగుబాటుపై డిమాండ్ల వెల్లువ

వాషింగ్టన్, అక్టోబర్ 18 (ఏ ఐ పి)

పనామాలో సైనిక తిరుగుబాటు పలితంగా ప్రెసిడెంట్ అరియాస్ పదవీచ్యుతుడైనందుకు అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్క్ ఆందోళన వ్యక్తం చేశారు.

పనామా శాంతి నిర్వహణ కార్యక్రమ పరిధిలోనే పనామాలో పరిస్థితి ఈ పరిణామాలు అమెరికాకు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఆయన అన్నారు

(పదవీ చ్యుతుడైన ప్రెసిడెంట్ అరియాస్ ఇప్పుడు అమెరికా అధీనంలో ఉన్న పనామా కాలువ ప్రాంతంలోనే నివశించుకొని ఉన్న విషయం పాఠకులకు విదితమే.)

నిన్న జరిగిన సైనిక తిరుగుబాటు వ్యవస్థా పనామా అమెరికాల మధ్య సంబంధాలు ప్రమాదానికి తెగిపోయినట్లే కాని కాదని అమెరికా అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

జలాశయం మధ్య చిక్కుపడినవారిని రక్షించిన హెలికాప్టర్ చాకచక్యం

న్యూఢిల్లీ, అక్టోబర్ 18 (యు.ఎన్.ఐ)

పశ్చిమబెంగాల్‌లో ఇటీవల వరదలు వచ్చినప్పుడు, సముద్రతీరాల నుండి ఆరుగురుపోలీసులను గతి దక్షతతో హెలికాప్టర్ ద్వారా వైమానికదళ అధికారులు కాపాడారు. పశ్చిమ సాయుధ బలాలకు చెందిన ఇను మడింపబడిపోయి.

పానిమాట సమీపాన కొండ దరువ్వకలు జలాశయ మధ్య చిక్కుపడిపోయి. ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని చెట్టుమీద ఉన్నారని ఈ నెల 6న ఉదయం పాయంత్రం పొద్దుపోయిన తర్వాత వైమానికాధికారులకు సమాచారం అందింది. వైమానిక దళానికి చెందిన రెండు హెలికాప్టర్లు సహాయ కార్యక్రమంపై వెంటనే బయలుదేరాయి. ఆ రెండు హెలికాప్టర్లకు పైలట్ లెఫ్టినెంట్ చౌదరి, పైలట్ లెఫ్టినెంట్ లెహోవా చోదకత్వం వహించారు.

ఆ ఇద్దరు పైలట్లు నిశితదృష్టితో పరిసరాలను పరిశీలిస్తూ, జలాశయ మధ్య ఉన్నవారు పొడిచేలపై నిలిచి, వారిచుట్టు సహాయం ఉరకలుచేస్తున్నవారిని గుర్తించారు. వారిచుట్టు సహాయం ఉరకలుచేస్తున్నవారి ఇద్దరు సైతం తమ హెలికాప్టర్లను చాలా క్రిందుగా నడిపించి ఆ పొడి చేలపై ఒక్క హెలికాప్టరు మాత్రమే దిగడానికి సాధ్యమని గ్రహించారు జలాశయం మధ్య హెలికాప్టరును దించడానికి ఎంతో చాకచక్యం అవసరం.

ఆ ప్రదేశంలో పలయాకారంగా తిరుగుతూ ఉండవలసినదిగా రెండవ హెలికాప్టర్ చోదకునికోరి ఫ్లయిట్ లెఫ్టినెంట్ చౌదరి తన హెలికాప్టరును పొడిచేలపై దించడానికి ప్రయత్నించారు. హెలికాప్టర్ చక్రాలు చేలకు తాకగా, చేల గట్టుగా లేదనీ హెలికాప్టర్ ఇసుకలోకూరుకుపోతుందనీఆయన తలచుకున్నారు చౌదరి రెండవ ప్రయత్నంలో హెలికాప్టరును చాలా దిగువకు తెచ్చారు. చక్రాలు చేలకు తగులుతూ దిగువకు తెచ్చి అదే సమయంలోనే ఆగిస్తూ ఉన్నారు ఈ లోగా హెలికాప్టరులోఉన్న కోపైలట్ గబగబా తలుపు తెరచి, ముగ్గురు వ్యక్తులు హెలికాప్టర్ లోకి రావలసినదిగా సైగ చేశారు.

జలాశయం మధ్య చిక్కుపడిన ఆరుగురిలో ముగ్గురు పోలీసులు హెలికాప్టర్ లోకి రావలసినదిగా సైగ చేశారు.

ముగ్గురు పోలీసులలో చౌదరి తన హెలికాప్టరును తీసుకుపోయిన తర్వాత, పైలట్ లెఫ్టినెంట్ లెహోవా తన హెలికాప్టరును అదేమోసారు దిగువకు తెచ్చి తక్కిన ముగ్గురిని రక్షించారు.

వైమానికులు ఇద్దరు ఇంతటి సాహసకృత్యం ప్రదర్శించకపోయినట్లయితే, ఆరుగురు పోలీసులు ప్రవాహంలో కలసిపోయి ఉండేవారు.

ప్రైవేట్ ప్రాక్టీసు నిషేధం ప్రతిపాదన పట్ల సివిల్ సర్జన్ల సంఘాల హర్షం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 13

ప్రభుత్వ వైద్యులలో ఉన్న కొద్దిమంది ప్రైవేటు ప్రాక్టీసును నిషేధిస్తూ ప్రభుత్వ యోచన పట్ల ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్జన్ల సంఘం హర్షం ప్రకటించింది.

ఉస్మానియా వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కె. వాయిస్ అధ్యక్షతన జరిగిన సర్జన్ల సమావేశంలో ప్రైవేటు ప్రాక్టీసు నిషేధ ప్రతిపాదన పై రెండు గంటలపాటు చర్చ జరిగింది.

ఆ నిషేధం అమలులోకి వచ్చినప్పటికీ కుండ డాక్టర్లకు సముచితంగా పరిహారం ఇవ్వడానికి ఆసిస్టెంట్ సర్జన్లు గౌ కొనాలని సమావేశం డాక్టర్ల ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ప్రైవేట్ ప్రాక్టీసు నిషేధాన్ని వ్యతిరేకిస్తూ ప్రభుత్వం పై కొందరు కోర్టు కెళ్లడం పట్ల సమావేశం విచారం వ్యక్తం చేసింది. లోపల అంతర్గతంగా సమస్యలు పరిష్కరించుకోవడానికి అవకాశం కల్పించాలని సమావేశం సూచించింది.

ప్రైవేట్ ప్రాక్టీసు నిషేధాన్ని వ్యతిరేకిస్తూ ప్రభుత్వం పై కొందరు కోర్టు కెళ్లడం పట్ల సమావేశం విచారం వ్యక్తం చేసింది. ఇప్పటికే ఆ కేసు ఒకటి ఉన్నట్టు తెలుస్తోంది. ఆ కేసు తీర్పు ఆధారంగా ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్జన్ల సంఘం తన నిర్ణయాన్ని ప్రకటించనుంది. మధ్యలో ఒక ప్రత్యేక సర్వీసు ఏర్పాటు చేయడం ఆచార్యగా

ఉస్మానియా విశ్వవిద్యాలయ స్వర్ణోత్సవాల సందర్భంగా జరిగిన విద్యార్థులకు మహాసభలో వైస్‌చాన్సలర్ డి ఎస్. రెడ్డి ప్రసంగించిన దృశ్యం

పశ్చిమ జర్మనీలో 7 వేల అణ్వాయుధాలు ఉన్నట్టు క్లిఫర్డ్ వెల్లడి

బెర్లిన్, అక్టోబర్ 18 (ఎ.ఎఫ్.పి)

పశ్చిమజర్మనీలో నేడు 7200అణ్వాయుధాలు ఉన్నాయని అమెరికారక్షణ శాఖ మంత్రి క్లిఫర్డ్ నిన్న ఇక్కడ వెల్లడించారు.

అవసరమైతే అణ్వస్త్రాలను వివిధంగా ఉపయోగించాలా అన్న విషయంపైనే అణ్వస్త్ర వ్యవహారాలకు చెందిన బాటోబ్ బృందం ఇటీవలి సమావేశంలో చర్చించినట్టు వ్యతిరేక విశేషణలతో ప్రసంగిస్తూ అయన చెప్పారు.

బెర్లిన్‌పై బలప్రయోగానికిపాల్పడితే అమెరికా సహించలేదని ఆయన అన్నారు.

ఆంధ్రప్రాచ్య కళాశాల విద్యార్థి సంఘఎన్నికలు

హైదరాబాద్ అక్టోబర్ 18

నల్లకుంటలోని ఆంధ్రప్రాచ్య కళాశాల విద్యార్థి సంఘ ఎన్నికలు ఈనెల 19వ తేదీన కళాశాల ప్రధానాచార్యులు శ్రీ శివుమారి విశ్వనాథశర్మ అధ్యక్షతన జరిగినవి. ఈ క్రింది వారు ఎన్నికైనారు.

అధ్యక్షుడు శ్రీ ఎమ్ పార్థసారథి కార్యదర్శి ఎమ్. నరహరి ఉపాధ్యక్షుడు ఎన్. మధుశేఖరశర్మ సంయుక్త కార్యదర్శి వి. హరిపరోత్తమరావు కోశాధికారి కె. వెంకట సత్యనారాయణ

కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు కె. సత్యనారాయణ, ఎస్ వెంకటాచార్యులు, వై. ఎమ్. రామశర్మ, దత్తాత్రేయశర్మ కె. వెంకట సత్యనారాయణ శ్రీరామమూర్తి సుబ్బరావు వి. మీనాక్షి విద్యార్థి సంఘ హితవరులుగా నియమించబడిరి.

ఒలింపిక్ క్రీడల ఉత్సవంలో ఉత్తర కొరియా నిరసన

సిమ్లోసిటీ అక్టోబర్ 18 (యూనిటర్)

19వ ఒలింపిక్ క్రీడల పోటీలప్రారంభోత్సవాన్ని నిన్న ఉత్తర కొరియాబహిష్కరించింది.

తమదేశాన్ని "డెమోక్రటిక్‌పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ కొరియా" అని వ్యవహరించనందుకు నిరసనగా ఉత్తరకొరియా ప్రతినిధులు ఈ ప్రారంభోత్సవాన్ని బహిష్కరించారు.

బైలడిల్లా - విశాఖ మధ్య పైప్‌లైన్ల రాకపోకలకు అంతరాయం

జగ్‌దల్‌పూర్, అక్టోబర్ 18

అనంతగిరిమాట్ ప్రాంతంలో విపరీతమైన వర్షాలు కురిసి, కొండచరియలు విరిగిపడి, డి.బి.కె పైప్‌లైన్ మధ్యలో పోతలకు పనికిరాకుండా ధ్వంసమైనది.

భద్రతగా బైలడిల్లా ఇనుప గనుల ప్రాంతానికి విశాఖపట్టణం ప్రాంతానికి మధ్య పైప్‌లైన్ల రాకపోకలకు అంతరాయం కలిగినది.

పవార మంగళం రాగాడ్ సందర్శన

బొంబాయి అక్టోబర్ 18

నిరసనల ప్రదర్శనకారులు జనకుమారుడు గళ వారి రోజుల వాలు ఇరానీలో వ్యక్తిగతంగా నిన్న బాగ్దాద్‌కు వెళ్లారు.

జూదం నేరంపై అరెస్టయిన వ్యక్తులు జామీనుపై విడుదల

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబర్ 18

నగరంలో అబిడ్స్‌రోడ్ ప్రాంతంలోని ఒక పెద్ద హోటల్‌లో జూదం ఆడుతున్న నేరంపై నిన్న అరెస్టయిన 11 మంది నిందితులు నేడు నగర మేజిస్ట్రేటు జామీనుపై విడుదల అయారు. వీరిలో కొందరు ఇదివరకే శిక్ష అనుభవించిన పాత నేరస్తులని తెలిసినది.

కపట సి.ఐ.డి.ల వంచన

పాలకుర్తి అక్టోబర్ 18 (యు ఎన్ ఐ)

కపట సి.ఐ.డి.ల వంచనవల్ల ఒక రైతు ప్రజ్ఞకు 40వేల రూపాయలు కోల్పోయాడు

మహమ్మద్ మొహిద్దీన్ అనే ప్రయాణీకుడు తాను ఎ.దారుకు డిటెక్టివ్ అని, ఈనెల 11వ తేదీన ఇద్దరు ఘరానాదుస్తులు ధరించిన పెద్దమనుష్యులువచ్చి తాము సి.ఐ.డి అధికారులమని చెప్పుకొని అడిగినవి గా బాగా చూచుకొని అరోపణ కలిగి కట్టుకున్నదుకు తీసుకుని పోతామనిచెప్పి, అందివద్దనున్న 40 వేల రూపాయలు దక్కించుకుని వారిలో పరారైనారు

పోలీసుల దర్యాప్తు కొనసాగుతున్నది.

నాకాదళాన్ని పటిష్టం చేయడానికి ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లి అక్టోబర్ 18 (పి.టి.ఐ)

పైకి దురాక్రమణలను తిరస్కరించి శాంతిపూర్వకంగా భారత ప్రభుత్వం నౌకాదళ విస్తరణ, అధునీకరణ కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలుస్తున్నది

త్వరలో కొత్త యుద్ధ విమానాలను సేకరించాలని కూడా నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

మనదేశం ఒకటన్నర దశాబ్దాలపాటు నౌకాదళాన్ని పూర్తిగా అలక్ష్యం చేసిన అనంతరం మారుతున్న పరిస్థితులను గమనించి ప్రభుత్వం యీనిర్ణయం తీసుకున్నదని తెలుస్తున్నది.

ఒకొక్క నౌకను నిర్మించడానికి నాలుగు సంవత్సరాలు, అతరువాత అనౌకను పడవడంలో నిష్ణాతులకు శిక్షణ ఇవ్వడానికి ఒక సంవత్సరం పడుతుంది

ఖారత వైమానిక దళం అపూర్వ కృషి

రాష్ట్రపతి గౌరవ పతాక ప్రదానం

న్యూఢిల్లి అక్టోబర్ 18

భారత వైమానిక దళానికి చెందిన 1వ దళ, 1948 ఏప్రిల్ 1వ తేదీన ఆరంభమైన నాటినుంచి నేటివరకు అపూర్వమైన కృషి చేసింది ఈ కృషికి పరిగణనగా ఈ నెలలో అందర్ ఎమీ దళంలో అదంపూర్ లోని వైమానికదళ కేంద్రంలో జరిగే ఉత్సవంలో రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ ఈ దళానికి పతాక ఒకటి బహూకరిస్తారు.

మొదట్లో వాడ్రీ విమానాలు మాత్రమే వాడుతూఉండే ఈ దళంలో ఈనాడు మిగ్-21 రకం విమానాలు వాడకంలోకి దిగుమతినవచ్చింది. 1962 నుంచి 1965 వరకు అన్ని యుద్ధాలలోనూ ఈ దళ అత్యంత ప్రముఖ పాత్ర వహించింది. ద్వితీయ ప్రపంచ మహాసంగ్రామంలో అపూర్వధైర్యసాహసాలు ప్రదర్శించినందుకు గాను ఈ దళానికి చెందిన 22 మంది విమాన పోరుకులలో 11 మంది ప్రత్యేక పతకాలు బహూకరించబడ్డాయి పూర్వపు ఈ దళ కాలాలకు దళవాయిలుగా పనిచేసిన వారిలో కొందరు భారత వైమానిక దళంలో అత్యంత ఉన్నత స్థానాలు అలంకరించారు.

ఫిలిప్పైయిన్స్‌తో దర్పులకు మలేసియా అంగీకారం

కౌలాలంపూర్ అక్టోబర్ 18 (రాయిటర్)

సాబా ప్రాంతంపై ఉన్నవివాదం వల్ల ఇరుదేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితిని సడలించడానికి ఫిలిప్పైయిన్స్‌తో దర్పులు జరపడానికి అంగీకరించినట్టు మలేసియా నేడు ప్రకటించినది.

ఫిలిప్పైయిన్స్ విదేశాంగమంత్రి రామోస్‌తో మలేసియా ఉపప్రధాని టున్ అబ్దుల్ రజాక్ ఈ నెల ఉత్తర్వులో టోక్యోలో దర్పులు జరుపుకోవాలని మలేసియా ప్రకటించినది

శ్రీ ప్రసాదరాయ వర్ధంతి ఉత్సవం

నరసరావుపేట అక్టోబర్ 18

ఆంధ్రనాట పితామహ హరిప్రసాదరావు 82వ వర్ధంతోత్సవములు యీ నెల 17 తేదీలలో శ్రీ సాధనాడయ్య సంఘం హాలులో ఘనంగా జరిగినవి అనేకమంది పుర ప్రముఖులు కవులు కళాకారులు ఈ ఉత్సవములలో పాల్గొన్నారు.

శ్రీ శ్రీనివాస చక్రవర్తి సభకు అధ్యక్షత వహించారు. సభా ప్రారంభంలో పరిషత్ కార్యదర్శి శ్రీ మందపాటి రామలింగేశ్వరరావు సదస్యులను స్వాగతం చెప్పుతూ నాటకపితామహుని జీవితము మరియు రచనలు గురించి నూరులోపు కళాశాల విద్యార్థులకై పోటీలు నిర్వహించి పురస్కారములు గాని స్థలము మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసారు

జిల్లా జడ్జి శ్రీ యస్. మధుసూదనరావు ఈ ఉత్సవాలకు ప్రారంభోత్సవ మరియు భారత చలన చిత్రములలో పాశ్చాత్య తరహాల నకలు పనికిరాదని అభివర్ణించి అశ్లీల చిత్రాలు నిమిత్తం చారు పట్టుకుని చిత్రములుగాని దేశాభ్యుదయమునకు మరియు సాంఘిక అభ్యుదయమునకు తోడ్పడునవిగా ఉండునట్లు చూడవలెనని సూచించారు. శ్రీయుత మదన వేంకట స్వామి బృందము వారు వాద్యసహకారంతో సభ ప్రారంభించబడెను.

సభాధ్యక్షులు శ్రీ శ్రీనివాస చక్రవర్తి ప్రసంగిస్తూ హరిప్రసాదరావు అభినయ ప్రజ్ఞావిశేషాలను వారి రంగస్థల అనుభవాలను వివరించారు.

శ్రీ ప్రసాదరావు జీవిత విశేషాలను శ్రీ నడింపల్లి లక్ష్మీనరసింహారావు వివరించారు.

పరిషత్తు తరపున ప్రముఖ రంగస్థల నటుడు శ్రీ పాపరాజు రమణారావుకు శ్రీ యస్. సుధామాధవరావు మాటపదహారు ఇచ్చి సత్కరించారు

మొదటిరోజు కార్యక్రమమునకు శ్రీ బుర్రపుడి యజ్ఞనారాయణ అధ్యక్షత వహించారు శ్రీ బందాలోపు జేష్ఠేశ్వరరావు సభకు ప్రారంభిస్తూ గుంటూరులో నాటకశాల నిర్మాణములో తమకు కలివచన లేకుండా తోడ్పడగలమని హామీ ఇచ్చారు.

సభానంతరము శ్రీరామనవదశా పట్టాభిషేకము పతిపావిత్రి నాటకములు వరుసగా రెండు రోజులు అత్యంత రసవత్తరముగా ప్రదర్శించారు. కార్యదర్శి శ్రీ రామలింగేశ్వరరావు సందర్శన సమర్పణ గావించిరి.

వర్ధమాన దేశాలమధ్య దృఢతర స్నేహ సంబంధాలు

జార్జిటౌన్ సభలో ప్రధాని ఇందిర ఉద్ఘాటన

జార్జిటౌన్ గయానా, అక్టోబర్ 18 (ప. ప)

వర్ధమాన దేశాలమధ్య పరస్పర స్నేహ సంబంధాలు దృఢతరం కావలసిన అవశ్యకత ఎంతైనా కలదని ప్రధాని ఇందిరా గాంధీ నేడు ఇక్కడ అన్నారు.

భారత గయానా దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలలో చాలా సామ్యం ఉన్నదని అయితే సంస్కృతి, మతాలమధ్య సామ్యాలను చూచి సంతృప్తిపొందడం కంటె శాంతి సౌభాగ్యాల సాధనకు కృషిలో సామ్యాన్ని సమీప్యాన్ని ప్రాతిపదికగా భావించడమే ఉత్తమమని ఇందిరా గాంధీ నేడు ఇక్కడ తనకు జరిగిన పౌరసన్మానానికి సమాధానమిస్తూ చెప్పారు.

మానవాళి శ్రేయస్సుకై గాంధీ స్నేహులు చేసిన కృషిని భారత దేశం ప్రజాస్వామ్య లక్ష్యాలను ప్రపంచము గుర్తించినదని జార్జిటౌన్ మేయర్ పర్సిబాల్డు కాడ్రిగ్టన్ అన్నారు.

ప్రధాని బర్నహామ్ కూడా ఈ సమావేశంలో ప్రసంగించారు.

దీపావళి సందర్భంగా తపాలా బట్వాడకు ప్రత్యేక ఏర్పాట్లు

బొంబాయి అక్టోబర్ 18 (యు.ఎన్.ఐ)

దీపావళి పండుగ సందర్భంగా కానుకలు, శుభాకాంక్షలు పంపేవారి సౌలభ్యానికి అవసరమైన ఎంతైనా కలదని ప్రధాని ఇందిరా గాంధీ నేడు ఇక్కడ అన్నారు.

భారత గయానా దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలలో చాలా సామ్యం ఉన్నదని అయితే సంస్కృతి, మతాలమధ్య సామ్యాలను చూచి సంతృప్తిపొందడం కంటె శాంతి సౌభాగ్యాల సాధనకు కృషిలో సామ్యాన్ని సమీప్యాన్ని ప్రాతిపదికగా భావించడమే ఉత్తమమని ఇందిరా గాంధీ నేడు ఇక్కడ తనకు జరిగిన పౌరసన్మానానికి సమాధానమిస్తూ చెప్పారు.

మానవాళి శ్రేయస్సుకై గాంధీ స్నేహులు చేసిన కృషిని భారత దేశం ప్రజాస్వామ్య లక్ష్యాలను ప్రపంచము గుర్తించినదని జార్జిటౌన్ మేయర్ పర్సిబాల్డు కాడ్రిగ్టన్ అన్నారు.

ప్రధాని బర్నహామ్ కూడా ఈ సమావేశంలో ప్రసంగించారు.

జునాగఢ్ జిల్లాలో సంపూర్ణ హర్తాళ్

వ్యవసాయ విశ్వవిద్యాలయ ఏర్పాటుకై ఆందోళన కొనసాగింపు

జునాగఢ్ అక్టోబర్ 18 (పి.టి.ఐ)

జునాగఢ్‌లో వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసే పక్షపాతంపై ఒత్తిడి తెచ్చే నిమిత్తం జునాగఢ్ జిల్లాలోని దాదాపు అన్ని పట్టణాలలోనూ హోటళ్లు దుకాణాలు వ్యాపార స్థలాలు మొదలైనవాటి నన్నిటిని నిన్నమూసివేసి హర్తాళ్ జరిపారు.

గుజరాత్ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని జునాగఢ్‌లో ఏర్పాటు చేయించేందుకు సాగుతున్న ఆందోళన 18వ రోజున కూడా కొనసాగుతున్నందుకు హర్తాళ్‌గా నిన్న జరిగిన హర్తాళ్ జరిగింది.

హర్తాళ్‌తో వ్యాపార కార్యకలాపాలన్నీ స్తంభించిపోయాయి.

బాలల దినోత్సవ బహుమతులు

హైదరాబాద్ అక్టోబర్ 18

ప్రతి సంవత్సరం లాగే యీ సారు కూడా విశేష ధైర్యసాహసాలను ప్రదర్శించిన బాలలకు జాతీయ బహుమతులు ఇస్తారు. ఈ బహుమతులను బాలల దినోత్సవం (నవంబర్ 14వ తేదీ) నాటికి ప్రకటిస్తారు ఈ అవార్డులకు దరఖాస్తులను యీ నెల 17వ తేదీలోగా "ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ శిశు సంక్షేమ మండలి 6-8-1247 పాగాలగుట్ట మా పోస్టాఫీసు గూడ హైదరాబాద్" చిరునామాకు పంపించాలని తెలియచేసినారు.

ఎంత తక్కువ నొప్పి?

న్యూఢిల్లి అక్టోబర్ 18 (యు ఎన్. ఐ)

గత కొన్ని సంవత్సరాల క్రితం కంటే ఇప్పుడు మనలో చాలా మంది తల నొప్పి ఎక్కువగా సమస్యనా?

ఆంధ్రప్రదేశ్ వాడకం ఎక్కువగా వాడాలని చూచే తల నొప్పి ఎక్కువైనట్లే కాదు సమస్యదని పాకేశాభివృద్ధి పైకెక్కి రేటే అనరల్ కార్యాలయంలో పారిశ్రామిక విషయాల సలహాదారు డాక్టర్ వి. పాలన్నారు

ఇప్పుడు పొలంకు 600 టన్నుల ఆంధ్రప్రదేశ్ వాడకం జరుగుతున్నదని, కొన్నేళ్ళక్రిందట ఇది లో సగం కూడా వాడకం ఉండేది కాదని ఆయన అన్నారు.

హైద్రాబాద్‌లో ఎగుమతి దిగుమతుల కంట్రోలు ఆఫీసు ఏర్పాటు

న్యూఢిల్లి, అక్టోబరు 18

హైదరాబాద్‌లో యేర్పాటు చేయబడిన ఎగుమతుల దిగుమతులకంట్రోల్ ఆఫీసు అక్టోబరు 15నుంచి పనిచేయటం ప్రారంభించినదని ఎగుమతులదిగుమతుల డెప్యూటీ చీఫ్ కంట్రోలర్ దీనికి అధికారి

శ్రీకాకుళం, విశాఖపట్టణం, తూర్పు గోదావరి పశ్చిమ గోదావరి, కృష్ణా గుంటూరు-ఈ ఆరు జిల్లాలు మినహా మిగతా ఆంధ్రప్రదేశ్ అంతా తుంగభద్ర అధికారం క్రిందనున్నది ఆ ఆరు జిల్లాలు విశాఖపట్నంలోని ఎగుమతులు, దిగుమతుల కంట్రోలర్ అధికారంలో వుంటాయి. అయితే ఈ ఆరుజిల్లాలలో సహా ఆంధ్రప్రదేశ్ లోని సమోదైన ఎగుమతి దారులు, దిగుమతి విధాన క్రింద పెట్టుకునే దరఖాస్తులను హైదరాబాద్‌లోని ఎగుమతుల దిగుమతుల డెప్యూటీ కంట్రోలర్ పరిశీలిస్తారు.

ఆంధ్రప్రదేశ్ లోని ఎగుమతి దారులు దిగుమతి దారులకు ఈ కొత్త కార్యాలయం ప్రయోజనకారిగా ఉండవచ్చు.

మీ కష్టార్జితంతో జూదం కాదు

do not gamble

మోసపుధరలతో జాగ్రత్తగా వుండండి!

ఇండియాలో ప్రథమ పర్యాయం

ట్రాన్సిస్టర్-రు 125/- + పన్నులు

స్టాండర్డ్-హి ఫి.డ స్పీకర్ రేడియో బ్యాండ్

లైసెన్సు రుసుములో 50% తగ్గింపు

మరియు

అనేక మోడల్స్ వాష్‌వెల్ వాషింగ్ మిషన్లుకూడా గలవు

సంప్రదించండి. ఫోన్: 34289

మురళి అండ్ రామ్

చాదర్‌ఘాట్ హైస్కూల్ పందులో, అబిడ్స్‌రోడ్, హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ అంతటా డీలరు కావలెను.

స్థానిక డీలర్లు: భగవాన్ ఎలక్ట్రికల్స్ అబిడ్స్ సర్కిల్, హైదరాబాద్; అమర్‌వీర్ రేడియోస్: 4-1-11, పాత లోయీగూడ, సుభాష్‌రోడ్, సికింద్రాబాద్. (H.A.)

సమస్య

ఏ ఆహార పానీయాన్ని సేవించాలి!

నిర్దుష్టమైన టానిక్ ఆహారం

కోకో మాల్టీన్

మీరు సేవించాలనడానికి 5 సత్యమైన కారణాలు లిఖిత!



కోకో మాల్టీన్ లేబొరేటరీస్ ప్రొప్రయిటర్స్: కోకో మాల్ట్ ప్రైవేట్ లిమిటెడ్, ఆ. పాత రోడ్, బొంబాయి.

ప్రాంతీయ అమ్మకపు కార్యాలయం: 142ఎ/16, వెండర్ గాస్‌రోడ్, సికింద్రాబాద్-ఫోన్: 78491

హైవే డ్రైవర్ ఎక్కువ బరువును తోలగలడు

డన్‌లప్ హైవే టైరులను వాడితే ప్రతి ట్రిప్పుకు మీరు ఎక్కువ లాభం సంపాదించవచ్చు. ఈ టైరులకు అదనపు హెవీ డ్యూటీ కేసింగ్ వున్నందున అవి ఎక్కువ బరువును మోయగలవు కనుక ఎక్కువ లాభాలు తీయవచ్చు. డన్‌లప్ టైర్ విశిష్టమైన ప్రత్యేక పద్ధతిలో తయారుచేయబడినందున ఎంత దూరం ప్రయాణంచేసినా అవి చేరెక్కవు. అందుచేత మధ్యలో ఆగి కాలాన్ని వ్యర్థపరచవలసిన అవసరం వుండదు. అదనపు హెవీ డ్యూటీ కేసింగ్ ఎక్కువసార్లు రీట్రెడ్‌లు చేయడానికి అనుకూలమైనది కూడా.

డన్‌లప్ హైవే

ఇప్పుడు అదనపు హెవీ డ్యూటీ కేసింగ్‌తో

గట్టిదేగాక, పడిచివంతసేపు వేడెక్కకుండా వుండేది

DUNLOP TR.

ఆర్థిక రంగంలో రాష్ట్రాలకు సంపూర్ణ స్వేచ్ఛ అవసరం

ఎస్.కె. పాటిల్ సూచన: కేంద్ర జోక్యం నానాటికి అధికమవుతుందని విమర్శ

అహ్మదాబాద్, అక్టోబర్ 18 (యు.యస్.ఐ)

ఆర్థికరంగంలో రాష్ట్రాలకు స్వేచ్ఛ అవసరమని రైల్వేశాఖ మాజీ మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ నేడు విజ్ఞప్తి చేశారు.

ఇక్కడకు సుమారు 10 మైళ్ళ దూరాన రబ్బర్ ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం చేస్తూ ఆయన పై విధంగా విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రాల వ్యవహారాలలో కేంద్రం జోక్యం చేసుకోవడం నానాటికీ అధికమవుతున్నదని ఆయన విమర్శించారు.

జాతీయైక్యత పేరిట రాష్ట్రాల అభివృద్ధికి అవరోధకమైన కొన్ని బాధ్యతలను కేంద్రం స్వీకరించినది. రాష్ట్రాలు తమ ప్రణాళికలను తాము రూపొందించుకొనే అవకాశం ఎందుకు ఇవ్వరాదని కేంద్రం అనుమతిలేకుండా పరిశ్రమల పరిశ్రమకు ఎందుకు అవకాశం ఇవ్వరాదు? అని ఆయన ప్రశ్నించారు.

ఎరువుల ఫ్యాక్టరీ ప్రాముఖ్యాన్ని వివరిస్తూ, ప్రభుత్వరంగంలో ఆ ఫ్యాక్టరీని నిర్మించుట చేయాలా లేక ప్రైవేటు రంగంలో నిర్మించుట కేయాలా అనేది రెండవ అంశమని ఆయన అన్నారు.

ప్రైవేటు పెట్టుబడిదారుల పట్ల గుజరాత్ ప్రభుత్వం అనుసరిస్తున్న అభివృద్ధికామక వైఖరిని ఆయన ప్రశంసించారు.

సంపదను పంపిణీ చేయాలంటే ముందు అవసరమైన వృద్ధి జరగాలని ప్రణాళికలను వ్యతిరేకిస్తూ ఆయన చెప్పారు. విదేశీ పెట్టుబడిని మాటికి మారుతూంటం ప్రవేశపెట్టాలా లేదు సమర్థిస్తానని ఆయన చెప్పారు.

ప్రస్తుత ప్రజాస్వామిక పద్ధతుల ప్రయోజనాలపట్ల ఆయన సందేహం ప్రకటించారు. కేవలం అవరణయోగ్యమైన పాలక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని శ్రీ పాటిల్ మాట్లాడారు.

నగ్నన్యత్యానికి బ్రిటిష్ నటి నిరాకరణ

లండన్, అక్టోబర్ 18 (ఎ. పి.)

ఇక్కడ ప్రదర్శింపబడుతున్న నాటకంలో వేదికపై నగ్నంగా నృత్యంచేయడానికి నిరాకరించడం ద్వారా బ్రిటిష్ నటి పామ్ ఆట్కిన్సన్ నాటకకర్తకు దైన అమెరికన్‌ను తిక్కరించినది.

"హాట్ స్పాట్" అనే ఈ నాటకం వర్సెస్టర్ సమీపం టూటింగ్ హామ్‌రోడ్‌లోని ప్రయోగాత్మక నాటకశాలలో ప్రదర్శింపబడుతున్నది.

నాజీజం తిరిగి విజృంభించడంపట్ల బాన్ పార్లమెంట్ ఆందోళన

బాన్, అక్టోబర్ 13 (డిపిఎ)

నాజీజం తిరిగి తలెత్తడం గురించి బాన్ పార్లమెంటు దిగువసభలో మూడు ప్రధాన రాజకీయ పక్షాలవారు ఆందోళన వ్యక్తపరిచారు.

నియో-నాజీజం తిరిగి విజృంభించడం గురించిన ఈ హెచ్చరికలు విపక్షపక్షాల ఆధిక్యతకు అధారభూతమైన ఎస్.డి.పి. 11 రాష్ట్ర శాసనసభలలోను ఏడింటిలో ప్రాతినిధ్యం నేడు కలిగి ఉన్నది.

1966 తమ పరిశీలనలో నేషనల్ డెమోక్రాటిక్ పార్టీ మరింత బలపడడమే కాక రాష్ట్ర శాసనసభలలోను ప్రాతినిధ్యాన్ని పెంపొందించుకున్నది.

ఈ పార్టీని నిషేధించాలన్న అభ్యర్థనపై వాదోపవాదాలు సాగుతున్నాయి

యుద్ధం చేయని సైనికులు

వాషింగ్టన్ అక్టోబర్ 18 [ఎ.పి.]

వియత్నామ్ యుద్ధరంగంలో పోరాడే అమెరికన్ సైనికులకంటే కార్యాలయాలలో ప్రాతపని ఇతర చిల్లర పనులుచేసే అమెరికన్ సైనికుల సంఖ్యయే అధికంగా ఉన్నది.

వియత్నామ్‌లో 4 లక్షల 50 వేల మంది అమెరికన్ సైనికులు సుమారుగా కార్యాలయ సిబ్బందిగా సేవకులుగా పని చేస్తున్నారు. యుద్ధరంగంలో పోరాడుతున్నవారి సంఖ్య లక్షకు మించలేదు.

ఓహియో నియోజకవర్గం నుండి సెనేటర్‌గా ఎన్నికైన డెమోక్రాటిక్ పార్టీ సభ్యుడు స్టీఫెన్ యంగ్ తన నియోజకవర్గం ఓటర్లకు ఉద్దేశించి వ్రాసిన బహిరంగ లేఖలో ఈ వివరాలు వెల్లడించారు

అమెరికా రక్షణశాఖ ఒక పెద్ద పట్ట వృత్తంవలె తయారైనదని ఆయన విమర్శించారు.

రాజ్‌కోట సమీపాన బోటు ప్రమాదంలో నలుగురి మరణం

రాజ్‌కోట, అక్టోబర్ 18 యు.ఎన్.ఐ)

జామ్‌నగర్ కు సుమారు 16 మైళ్ళ దూరానకల పహోయి రిజర్వాయర్ లో గత శుక్రవారంనాడు బోటు ప్రమాదం సంభవించగా నలుగురు మరణించినట్లు ఇక్కడకు సమాచారం అందినది.

వెన్నెల రాత్రి విహారార్థం ఎనిమిది మంది బోటుపై వెళ్ళగా అదికల్లోలంకలైనది. నలుగురు మాత్రం ఈదుకు రాగలిగారు. మిగతా నలుగురు మరణించారు. వారి దేహాలను మాత్రం ఒడ్డుకు తెచ్చారు.

కలుషిత ఆహారంవల్ల వందమందికి అస్వస్థత

రాజకోట్, అక్టోబర్ 18 [యు.యస్.ఐ]

భావనగర్ సమీపంలోని పుల్లార్ గ్రామంలో కలుషితాహారంవల్ల 100 మంది నిన్న హఠాత్తుగా అస్వస్థులైనారు. కలుషితమైన మజ్జిగవల్ల వారికి ఆపద సంభవించింది. ఇద్దరి పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నది.



లాభదాయకమైన అరటి తోటల పెంపకం

ఆకాశాల గోపాలానికి ప్రతికరమైనది-అరటిపండు. ఆరగించడానికి బలే చేమి, పూజలందైతే తేమి, పళ్ళారములందైతే తేమి పర్యాయతత్వాయిగా ప్రత్యక్ష మవుతుంది-అరటి.

అనాదిముండి మన దేశవాసుల వలరించిన అరటి ఇటీవలే విదేశీయుల వాక్షిస్తించడం మొదలు పెట్టింది. రష్యా, ఇటలీ మధ్య ప్రాచ్య-మొదలయిన రాజ్యాలకు మన దేశ ముండి అరటి ఎగుమతులు సాగుతున్నాయి. ఒక్క ఉత్తరప్రదేశ్ మినహాయిస్తే ఇంకా వ్యవసాయరంగాన్ని ఫలముగానీ సంపాదించనంత విదేశీ మారక ద్రవ్యాన్ని అరటి సంపాదిస్తూంది అంటేకాదు ఎక్కడా అరటితోటనుండి ఇంకే పైరూ ఇవ్వనంత విదేశీమారక ద్రవ్యం ఆర్జించవచ్చును.

ఉదాహరణకు-వెయ్యి ఎకరాల మిరియాల తోటనుండి 4లక్షల రూపాయలు ఆర్జించవచ్చును. వెయ్యి ఎకరాలలో జీడిమామిడి పెంపకం పై 12లక్షల రూపాయలు వస్తాయి. వెయ్యి ఎకరాల చెఱకు పైరు 20 లక్షల రూపాయల నిస్తుంది. కాని వెయ్యి ఎకరాల అరటి తోట నుండి ఒక కోటి రూపాయలదాకా ఆర్జించవచ్చును!

అదీగాక ఏడాది పొడవునా పండ్లనిస్తుంది అరటి. అందుకే ప్రత్యేకమార్గంగా అధిక సంఖ్యలో రైతులు అరటిని పెంచుతున్నారు. ఇట్లా పెంచేవారికి ఆయా రాష్ట్రాలలోని వ్యవసాయశాఖవారు ఆరోగ్యవంతమైన అరటి విత్తనాలనూ అరటి తోటలు పెంచడానికి కావలసిన ఋణాలను ఇస్తున్నారు. అరటి తోటలకు నీరు పెట్టడానికి అవసరమైన పంప్ సెట్‌లకు కాయితాల పద్ధతి మీద అమ్ముతున్నారు.

అరటిని పెంచడంలోని మంచిచెడులను పరిశీలించి, వాటిని వక్రమంగా సమన్వయపరచడానికి, ఇందులో అభివృద్ధికావలసిన మార్గాలను సూచించడానికి ఢిల్లీలోని భారతీయ వ్యవసాయ పరిశోధనాసంస్థవారు ఒక బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారు. చివరకూ రాష్ట్ర, జిల్లా, అడుదురై (మద్రాసు) పూనా మహారాష్ట్ర) కన్నూరు (కేరళ) కొయంబత్తూరు (ఆంధ్రలోగల అరటిపరిశోధనా కేంద్రాలు ఈ విషయమై పరిశోధనలుచేసి ఆయా రాష్ట్రాలలో అరటిపాగు కనవసరమైన మేలుపద్ధతుల జాబితాను తయారుచేశారు.

రుచికరము పర్వజనామోదకరమూ అయిన కర్పూర చక్కెర కేళి, పూవన్, మొర్టోమాన్, హరిచలీ వంటి అరటి రకాలు అరవై దాకా వున్నాయి అరటి పండ్ల నుండి తయారుచేయబడిన పానీయం విదేశాలలోకూడా అమ్ముడుపోతున్నది. గోధుమ పిండికన్న మూడు రెట్లు బలవర్ధకమైన పిండి అరటినుండి తయారవుతూంది. ఈ పిండినుండి సేమియాలు చేస్తున్నారు. మహారాష్ట్రలో అరటి తోటలు నుండి కాగితం తయారుచేస్తున్నారు.

వివిధంగా చూచినా ఇంటా బయటా కూడా అరటికి గిరాకీ కాబాటికీ హెచ్చుతున్నది. అరటిపెంపకానికి తగుప్రోత్సాహం లభిస్తున్నది. ప్రతి సంవత్సరమూ కేంద్ర ఆహార వ్యవసాయమంత్రిత్వశాఖవారి డైరెక్టరేట్ ఆఫ్ ఎక్స్‌టెన్షన్ వారు అరటి ప్రదర్శనల పేర్వురచి రైతులను ప్రోత్సహిస్తున్నారు. ఈసంవత్సరం సెప్టెంబరులో ఈఅరటి ప్రదర్శన పాట్నాలో జరిగింది

ఇంతగిరాకీ, ఇంత ప్రోత్సాహమూ, ఇంత ఆదాయమూ వున్న అరటిని ఇకనైనా అధికంగా రైతులు పెంచాలి. మన దేశానికి అవసరమైన విదేశీమారక ద్రవ్యాన్ని ఇంతకంటే అర్జించాలి.

చెక్ ప్రభుత్వంపై పాతతరహా కమ్యూనిస్టు ప్రముఖుల హెచ్చరికలు

ప్రాగ్ అక్టోబర్ 18 ఎపిపి)

సుమారు 400 మంది "పాతతరహా" కమ్యూనిస్టులు ఇటీవల ప్రాగ్‌లో సమావేశమై చెక్ ప్రభుత్వం బాధ్యతతో విధానాలను విమర్శించారు.

వీరిలో అధిక సంఖ్యాకులు పూర్వం పార్టీలో ప్రముఖ కార్యకర్తలుగా ఉంటూ ప్రస్తుత బాధ్యతతో ప్రజాస్వామ్యం లో జనవరి తదుపరి కాలంలో పదవులు కోల్పోయినవారని ఎ. ఎఫ్. పి వార్తా సంస్థ పేర్కొంటున్నది.

గత బుధవారంనాడు సి. కె. డి. ప్యాక్టరీ సమీపంలో జరిగిన ఈ సమావేశానికి ఆహ్వానితులను మాత్రమే అనుమతించారట రమ్యన్ విలేకరులు సైనికారి కాపులు కూడా ఉన్నట్టు తెలుస్తున్నది.

రేడియో టెలివిజన్‌ల సహాయంతో ప్రస్తుత ప్రభుత్వం జాతీయ దురభిమానాన్ని రెచ్చగొడుతున్నందువల్ల ఏర్పడిన పరిస్థితిపై చర్చకు ఈ సమావేశం ఏర్పాటైనది.

అశ్లీల సాహిత్యం పోస్టర్ల నిషేధానికి శాసన నిర్మాణం

విజయవాడ విశ్వహిందూ పరిషత్ అభ్యర్థన

విజయవాడ, అక్టోబర్ 18 (పిటిఐ)

పౌరులారా, అశ్లీల సాహిత్యం, పుస్తకాలు, చిత్రాలు, పోస్టర్లవల్ల యువకుల మనస్సులు దుష్ప్రభావానికి లోనవుతున్నందున వాటిని నిషేధించడానికై సత్వరంగా శాసనం నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరుతూ విశ్వహిందూ పరిషత్ విజయవాడశాఖ వార్షిక సమావేశంలో నేడు ఒక తీర్మానం ఆమోదించారు.

వార్షిక సమావేశంలో నేడు రెండవ రోజు జరిగిన చర్చలో, పై విధంగా తీర్మానం ఆమోదించారు.

హిందూమతంలోకి తిరిగి వచ్చిన వారికి అవసరమైన సలహాలు ఇస్తూ, మొత్తంమీద హిందువుల పై తికస్థాయిని పెంపొందించడానికి కృషిచేయడ కోసం సాధువులు, సన్యాసులు, పౌరాణికులు, పండితులు, ప్రతినిధులతోకూడిన సంఘాన్ని రాష్ట్రస్థాయిలో ఏర్పాటుచేయడానికి సమావేశంలో నిశ్చయించారు.

అశ్లీలమూలు, మతాలు, దేవాలయాలు, ధర్మధరంగల్లు తమకు వేదికలను ఉపయోగించుకొని, ప్రజలలో ధర్మప్రచారం చేయాలని కోరడానికి కూడా సమావేశం నిశ్చయించింది.

కొత్త సంస్థల కంటె పాత సహకార సంఘాలకే ప్రాధాన్యం

4వ ప్రణాళికా కార్యక్రమాలపై అధికార ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 18 (యు.ఎస్.ఐ)

సహకారోద్యమాన్ని విస్తరించడానికి ఉన్న సహకారసంఘాలను పటిష్టం చేయడానికే కాలుగల ప్రణాళికలో అధిక ప్రాధాన్యమివ్వనున్నట్టు అధికారులు ప్రకటించారు.

వివిధరకాల సహకార సంఘాలు సమర్థవంతంగా పనిచేసేటట్టు చూడడానికి ప్రాధాన్యమివ్వాలని సంకల్పించినట్టు సహకారరంగ అభివృద్ధి కార్యక్రమాలపై వెలువడిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆర్థిక స్థాయిలోకల సంఘాలకార్యకలాపాలను ప్రోత్సహిస్తాయి. ఆర్థికంగా లాభదాయకంగా లేని సంఘాలను రద్దు చేయడము లేదా ఇతర సంఘాలలో వాటిని విలీనంచేసి సరిగా పనిచేసేటట్టు చూడడము చేస్తారు.

రైతులకు రుణాలు లభించేలేయడం ద్వారా వ్యవసాయాభివృద్ధికి సహకార పరపతి సంఘాలు తోడ్పడగలవని భావిస్తున్నారు.

ప్రతిసంవత్సరం ఆ సంఘాలు ఇచ్చే స్వల్పకాలిక, మధ్య కాలిక రుణాల మొత్తం 1978-74 వ సంవత్సరాలకల 820 కోట్ల రూపాయలకు చేరవచ్చు. మొత్తం కాలుగల ప్రణాళికలో ఇచ్చే దీర్ఘకాలిక రుణసహాయ మొత్తం 700 కోట్ల రూపాయలు ఉంటుంది.

పంటపై రుణాలు ఇచ్చేపద్ధతిని సమర్థవంతంగా అమలుపరచడానికి రాబోవు సంవత్సరాలలో అధిక ప్రాధాన్యం లభిస్తుంది.

సహకార సంఘాలకూ, బ్యాంకులకూ వనరులు పుష్కలంగా లభించేట్టు చూడడానికికూడా చర్యలు గైకొంటారు.

జాతీయ సమైక్యతకు 'తంతి తపాలా' చిహ్నం

న్యూఢిల్లీ, అక్టోబర్ 18 (యు.ఎస్.ఐ)

నవంబరు 11వ తేదీనుండి దేశంలో పోస్ట్ పోస్టాఫీసులన్నిటిలోను తపాలాలపై "దేశసమైక్యతకు తంతి తపాలా" చిహ్నం అనే ప్రత్యేక ముద్రలు వేస్తారు

డబ్లిన్‌లో క్యాథలిక్ ప్రదర్శకులకూ, పోలీసులకూ ఘర్షణ

డబ్లిన్ (ఐర్లాండ్) అక్టోబర్ 13 (ఎ.పి)

